నేడు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

రాయదుర్గం: సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్‌కేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరుగుతుందని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు రాయదుర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తర్వాత ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈ మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ముగ్గుల పోటీలు

మియాపూర్: మహిళల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మియాపూర్‌లోని సత్య కళ్యాణి అపార్ట్‌మెంట్, ఆల్విన్ కాలనీలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీ, అపార్ట్‌మెంట్‌ల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల అందమైన ముగ్గులను వేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్‌మెంట్ల సంస్కృతి పెరిగి భారతీయ సంస్కృతి కనుమరుగవుతోందన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కస్తూరి, శ్రీదేవి, అంజలి, అసోసియేషన్ సభ్యులు వాణి, పట్టాభిరామ్, శ్రీనివాస్, అంకమ్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్‌నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. డ్రైనేజీ పొంగి రోడ్డు మీదకు రావడంతో దుర్గంధం, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన ఆదివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, సంతోష్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాంబే సర్కస్ ప్రారంభం

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గ్రేట్ బాంబే సర్కస్‌ను ఆదివారం మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ ప్రారంభించారు. ఈ సర్కస్‌లో చైనా, రష్యా దేశాలకు చెందిన కళాకారుల విన్యాసాలు ఆకట్టుకుంటాయని తెలిపారు.

ఇళ్ల మధ్య ఓయో రూమ్‌లు వద్దు

కార్పొరేటర్‌కు కాలనీవాసుల వినతి

మూసాపేట: నివాసాల మధ్య ఓయో రూమ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులుపడుతున్నామంటూ కాలనీవాసులు ,భరత్‌నగర్ కాలనీ న్యూ హెచ్ఐజీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌ను కలిసి వివరించారు. ఓయో రూమ్‌ల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కార్పొరేటర్ ఓయో రూమ్‌ల యజమానిని పిలిపించి తీసివేయాలని సూచించగా ఓయో యజమాని 15 రోజుల్లో తొలగిస్తానని హామీ పత్రం అందజేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీవాసులు విజయ్‌కుమార్, శివకుమార్, సత్యనారాయణ, అన్నపూర్ణయ్య, పాండురంగారావు, సుదర్శన్‌రెడ్డి, వేణుగోపాల్, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

చెత్త వేయకుండా.. 'వాచ్'మెన్

రాజేంద్రనగర్: ఓపెన్ పాయింట్లు, బహిరంగ ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు వాచ్‌మెన్లను నియమించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రధాన ఓపెన్ పాయింట్ల వద్ద సిబ్బంది కాపలా ఉంటున్నారు. చెత్త వేసే వారిని అడ్డుకుంటున్నారు. వారి ఫొటోలను సెల్‌ఫోన్లలో తీసి పంపిస్తుండటంతో ఓపెన్ పాయింట్ల వద్ద చెత్తను వేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. గతంలో ఓపెన్ పాయింట్ల వద్ద శుభ్రం చేసి రంగు రంగుల ముగ్గులు వేసి చెత్త వేయొద్దంటూ ప్రచారం చేశారు. ఇది విజయవంతమైంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ చెత్త , వ్యర్థాలను వేస్తుండటంతో రేయింబవళ్లు వాచ్‌మెన్ అక్కడ ఉండేలా చర్యలు తీసుకోవడంతో చెత్త వేయడం ఆగింది. ఈ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్, సులేమాన్‌నగర్, శాస్త్రీపురం డివిజన్ల పరిధిలో దాదాపు 60 ఓపెన్ పాయింట్లను గుర్తించారు. ఈ పాయింట్ల వద్ద రోజూ వాహనాలపై వెళ్లేవారు, స్థానికులు, దుకాణాల నిర్వాహకులు చెత్తను ఇష్టారాజ్యంగా వేసేస్తున్నారు. వీరికి ఒక్క పక్క కౌన్సిలింగ్ ఇస్తూనే ఆయా ప్రాంతాల్లో చెత్త వేయకుండా అడ్డుకునేందుకు వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేశారు. దీంతో ఓపెన్ పాయింట్ల వద్ద చెత్త వేయడం దాదాపు తగ్గిందని అధికారులు తెలిపారు.



రహదారులు.. కొత్తందాలు

ఆకర్షణీయంగా ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కూడళ్లు, ఫ్లైఓవర్లు


ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు వెళ్లే కూడళ్లు, ఫ్లైఓవర్ల ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. లైటింగ్ కూడా ఏర్పాటు చేయడంతో విద్యుత్ కాంతుల్లో మెరిసిపోతున్నాయి. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఐటీ కారిడార్ కూడళ్లలో, ఫ్లైఓవర్ల కింద పులి, జింక, దుప్పి, నెమలి, ఏనుగు, జిరాఫీ, కొంగ, పక్షుల బొమ్మలు ఏర్పాటు చేయడంతో ఆయా ప్రాంతాలు ఔరా అనిపిస్తున్నాయి. రహదారులకు కొత్తందాలు తెచ్చిపెట్టాయి. ఈ ప్రాంతాల వద్దకు రాగానే వాహనదారులు చూపు తిప్పుకోవడం లేదు. చాలా బాగుందంటూ ప్రశంసిస్తున్నారు.

–గచ్చిబౌలి/రాయదుర్గం
















శిలాఫలకం ఆవిష్కరణ

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ హిల్స్ కాలనీలోని సీతారామాంజనేయ దేవస్థానం అభివృద్ధికి లక్ష పైన విరాళం ఇచ్చిన దాతల వివరాలు శిలాఫలకంపై లిఖించారు. ఈ శిలాఫలకాన్ని ఆదివారం పీఏసీ చైర్మన్ గాంధీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవలో అందరూ పాలుపంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఘట్టమనేని వెంకటేశ్వరరావు, ప్రసాద్, హెచ్ఎంటీ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మూర్తి, సెక్రటరీ గోపిచంద్, సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం



కార్యక్రమంలో సీఐ నర్సింహ, ఐజయ్య, రవీందర్‌రావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: నెహ్రూ యువకేంద్ర భారత్ ప్రభుత్వం రంగారెడ్డి శాఖ, శేరిలింగంపల్లి బ్లాక్, వివేకానంద యూత్ అసోసియేషన్ సంయుక్తంగా బాలకృష్ణ హైస్కూల్ మైదానంలో ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ, జిల్లా ఎన్‌వైకే ఆఫీసర్ ఐజయ్య, ఎస్ఏసీడీ స్కూల్ చైర్మన్ రవీందర్‌రావులు క్రీడలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఎన్‌వైకే సభ్యులు కుమార్ యాదవ్, అడ్వొకేట్ నరేందర్‌రెడ్డి, నర్సింగ్ యాదవ్, నర్సింహాచారి, ఆంజనేయులు, సురేష్ యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



చందానగర్: వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

- భిక్షపతి ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి 11.00 గంటల వరకు జవహర్ కాలనీ రోడ్డు నంబర్ 4.5.6, కైలాష్‌నగర్, శ్రీదేవి థియేటర్ ఎదురుగా ఉన్న ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- పీజేఆర్ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్డు నంబర్ 1,3,5,7,10,12, లగ్జరీ అపార్ట్‌మెంట్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు

మియాపూర్‌లో..

మియాపూర్: శ్రీలా గార్డెన్, కేంద్రీయ విహార్ ఫీడర్ పరిధిలో.. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీలా గార్డెన్ మెయిన్ రోడ్డు, సుభాష్‌చంద్రబోస్ నగర్, నడిగడ్డతండా, అదేవిధంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు కేంద్రీయ విహార్ రత్నదీప్ బ్యాక్ సైడ్, మయూరినగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ రవిచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు.

మియాపూర్ ఎక్స్‌రోడ్డు పరిధిలో..

మియాపూర్ ఎక్స్‌రోడ్డు పరిధిలో.. సోమవారం ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు దత్త సాయినగర్, బాలాజీనగర్, ఆదిత్యనగర్, శ్రీరంగపురం కాలనీ, అరబిందో కాలనీ, లక్కీ రెస్టారెంట్ మెయిన్‌రోడ్డు, లోటస్ కాలనీ, ఆర్టీసీ బస్‌బాడీ మియాపూర్ డిపో, ప్రగతి ఎన్‌క్లేవ్, నీలిమ గ్రీన్స్, ఈ సేవా మెయిన్‌రోడ్డు, వడ్డెర బస్తీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

ముజిగల్ మ్యూజిక్ అకాడమీ ప్రారంభం

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నల్లగండ్ల హుడా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ముజిగల్ మ్యూజిక్ అకాడమీని గాయకుడు, రచయిత పి వి ఎన్ ఎస్ రోహిత్ ఆదివారం ప్రారంభించారు. మ్యూజిక్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంగీతాన్ని అందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో శాస్త్రీయ, పాశ్చాత్య సంగీతంలో విస్తృత శ్రేణి కోర్సులను నిష్ణాతులైన అధ్యాపకులచే బోధిస్తామన్నారు. పియానో, కీబోర్డు, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్ ఒకల్స్, హిందుస్థానీ ఒకల్స్, వెస్ట్రన్ ఒకల్స్, వయోలిన్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో సంగీత పరికరాలను విక్రయిస్తామన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న గాయకుడు, రచయిత రోహిత్, ఫౌండర్ డా.లక్ష్మీనారాయణ

విద్యుత్ షార్ట్ సర్క్యూట్.. అగ్నిప్రమాదం

- భయాందోళనకు గురైన మీనాక్షి టవర్స్ నివాసితులు
- సురక్షితంగా బయటికి పంపిన ఫైర్ సిబ్బంది



మంటను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది, బ్లాక్‌లలో పొగ అలుముకున్న దృశ్యం



మాదాపూర్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మాదాపూర్‌లోని ఖానామెట్ మీనాక్షి టవర్స్‌లో బీ,సీ బ్లాక్‌లలో ఎలక్ట్రికల్, టెలిఫోన్ వైర్లు ఒకే చోట(డట్)లో ఉండడంతో అగ్నిప్రమాదం చోటుచేసుకుందని ఫైర్ ఆఫీసర్ ఫాజిల్ తెలిపారు. ఆదివారం ఉన్నట్టుండి మంటలు రేగాయి. దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఆయా బ్లాక్‌లలో ఉన్న వారు భయభ్రాంతులయ్యారు. ఫైర్ సిబ్బంది వారిని సురక్షితంగా బయటికు పంపారు. మంటలను ఆర్పివేయడంతో అపార్టుమెంటువాసులు ఊపిరి పీల్చుకున్నారు.

రెస్టారెంట్ అగ్ని ప్రమాద ఘటనపై దర్యాప్తు ముమ్మరం



అగ్ని ప్రమాదం జరిగిన నాలెడ్జ్ సిటీలోని డిస్ట్రిక్ట్ 150 హోటల్ ఇదే..

గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌లోని నాలెడ్జిసిటీలోని సత్వ భవనంలో ఐదో అంతస్తులో ఉన్న డిస్ట్రిక్ట్ 150లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. సామగ్రి, ఫర్నిచర్, బార్‌లోని లిక్కర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. పేలుడు ధాటికి భవనం గోడలు చెల్లాచెదురయ్యాయి. సత్వ ఆపరేషనల్ మేనేజర్ పీయూష్ అగర్వాల్ ఇచ్చిన ఫిర్యాదుతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం డిస్ట్రిక్ట్ 150 రెస్టారెంట్‌ను ఇన్‌స్పెక్టర్ వెంకన్న సందర్శించారు. ఐదో అంతస్తులో ఉన్న రెస్టారెంట్‌తో పాటు 4వ అంతస్తులో ఉన్న క్వారమ్ క్లబ్‌లోను అద్దాలు ధ్వంసమయ్యాయి. గ్యాస్ లీక్, పేలుడు కారణంగానే అగ్ని ప్రమాదం చోటు చేసుకుందని ప్రాథమికంగా అంచనాకు వచ్చినప్పటికీ విచారణ చేపట్టనున్నారు. ఎఫ్ఎస్ఎల్, అగ్నిమాపక, జీహెచ్ఎంసీతో పటు అనుబంధ శాఖల అధికారులు అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించనున్నారు.

యోగా పోటీల్లో హెచ్‌సీయూ విద్యార్థుల సత్తా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



యోగాసనం వేస్తున్న విద్యార్థిని వైష్ణవి

రాయదుర్గం: యోగా పోటీలలో హెచ్‌సీయూ క్యాంపస్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. రంగారెడ్డి జిల్లా స్థాయి అండర్–14 విభాగం యోగా సీఎం కప్ పోటీలలో క్యాంపస్ స్కూల్ నుంచి పాల్గొన్న 7వ తరగతి విద్యార్థిని వైష్ణవి రిథమిక్ యోగా విభాగంలో రంగారెడ్డి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. దీంతో ఆమెను ఈనెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ప్రిన్సిపల్ మురళి మాట్లాడుతూ హెచ్‌సీయూ క్యాంపస్ స్కూల్‌లో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా వంటి వాటిల్లో కూడా రాణించేలా తర్ఫీదు ఇస్తున్నామన్నారు.పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు ఇతర అంశాలపై కూడా ఆసక్తి కనబర్చాలని సూచించారు.

దేవాంగ కులానికి ప్రాధాన్యమివ్వాలని వినతి

చందానగర్ : తెలంగాణ రాష్ట్రంలో దేవాంగ కులానికి ప్రాధాన్యమివ్వాలంటూ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్‌కు ఆదివారం కుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో బీసీ -బీ వర్గాలలో ఉన్నటువంటి దేవాంగ కులం చేనేత కార్మిక నేపథ్యంలో అట్టడుగున ఉన్నవారు అధికశాతం జంటనగరాలలో నివసిస్తున్నారన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జనాభా గణన అనంతరం దేవాంగ కులం సామాజిక, ఆర్థిక, స్థితిగతులు గుర్తించి వారికి తగు ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయాలని విన్నవించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

రాయదుర్గం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడకు చెందిన బజారావు నర్సుబాయి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.2.50 లక్షల మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, అనిల్, మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.



నానక్‌రాంగూడవాసికి ఎల్‌ఓసీ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

నిరుపేదలకు ఆపన్నహస్తం..

పటాన్‌చెరు: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణానికి చెందిన ఠాకూర్ నరేందర్‌సింగ్ ప్రమాదంలో ఎడమ కాలు కోల్పోయాడు. కృత్రిమ కాలు కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన ఒక లక్ష 25 వేల రూపాయలు అనుమతి పత్రాన్ని ఆదివారం నరేందర్‌సింగ్‌కు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజన్‌సింగ్ పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఆదర్శకాలనీగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: గోల్డెన్ తులిప్ కాలనీని ఆదర్శకాలనీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. కొండాపూర్ డివిజన్ గోల్డెన్ తులిప్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో అధికారులు, కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో అసంపూర్తి రోడ్లను త్వరలో పూర్తయ్యేలా చూస్తామన్నారు. అనంతరం కాలనీవాసులు రోడ్లు, వీధిదీపాలు, తాగునీరు. శానిటేషన్ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్ హమీద్‌పటేల్, ఎమ్మెల్యేను కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు రేవతి, ఎస్‌వీఎస్‌రాజు, ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రాజు, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీకృష్ణ, గిరిధర్, రాకేష్, రామారావు, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, రమాకాంత్, విజయ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పించాలి..

శేరిలింగంపల్లి: కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఆదివారం గుల్‌మొహర్‌పార్కు కాలనీ, నేతాజీనగర్ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు చేయాలని ఆయా కాలనీలవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ త్వరలో గుల్‌మొహర్ పార్కు కాలనీ, నేతాజీనగర్‌లలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. అసంపూర్తి పనులను పూర్తి చేయడంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో గుల్‌మొహర్‌పార్కు కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసీం, కాలనీవాసులు శారద, మోహన్ చారీ, గణేష్, సంతోష్, శ్రీనివాస్, సంధ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



గోల్డెన్‌తులిప్ కాలనీవాసులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, అసోసియేషన్ ప్రతినిధులు

శిల్పారామం.. కిటకిట









- నగరవాసులను ఆకట్టుకుంటున్న హస్తకళా మేళా
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ చేనేత హస్తకళా మేళా ఆదివారం కిటకిటలాడింది. నగరవాసులు చేనేత వస్త్రాలు, పలు ఉత్పత్తులు కొనుగోలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం టెక్సాస్ నుంచి వచ్చిన భరతనాట్య కళాకారులు పూజ, దిశ, నియతి, పార్కడల్‌లు అదిగో అల్లదిగో, తిల్లాన, తదితర అంశాలను, హైదరాబాద్ మహా రాష్ట్రియన్ అసోసియేషన్ అంబరీష్ లాహంకారి ఆధ్వర్యంలో డోల్‌తాషా (డ్రమ్స్) వాయించి ఆకట్టుకున్నారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ నుంచి గారడీ గొంబే జానపద నృత్యాలతో అలరించారు.